ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
12 ఆగస్టు
2025


# ఎస్.వీ.ఎన్‌లో ఇంట్రా స్పోర్ట్స్‌తో ఉరకలేసిన ఉల్లాసం...ఉత్సాహం

**స్టూడెంట్స్ కేరింతలతో మారుమ్రోగిన ఎస్.వీ.ఎన్ గ్రౌండ్**

**ఫిజికల్, మెంటల్ ఫిట్ నెస్ కోసమే క్రీడలు: ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్**

**ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్‌లో ఇంట్రా స్కూల్ కాంపిటీషన్స్ ప్రారంభం**

**క్రమశిక్షణతో స్పోర్ట్స్ విజయవంతం చేయాలి: ప్రిన్సిపాల్ మాధురి**

**స్టూడెంట్స్ సత్తా నిరూపించుకోవాలి: డైరెక్టర్ వృతిక్**





క్రీడాజ్యోతి తో మార్చ్ ఫాస్ట్ లో పాల్గొన్న స్పోర్ట్స్ కెప్టెన్ కీర్తన



మాట్లాడుతున్న ఎస్.వీ.ఎన్ డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్‌లో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎస్.వీ.ఎన్ ఇంట్రా స్కూల్ కాంపిటీషన్స్ సందడిగా ప్రారంభమయ్యాయి. ఉరకలేసే విద్యార్థుల ఉత్సాహం... ఆటల పోటీల్లో గెలవాలన్న తపన... శారీరక దారుఢ్యం కోసం క్రీడలే శరణ్యమని భావించిన ఎస్.వీ.ఎన్ యాజమాన్యం నిర్వహించ తలపెట్టిన ఇంట్రా స్కూల్ కాంపిటీషన్స్ కోలాహలంగా మొదలయ్యాయి. సోమవారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పోటీల ప్రారంభానికి గుర్తుగా ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి క్రీడా జ్యోతి వెలిగించారు. ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్ పాఠశాల జెండాను ఆవిష్కరించి, అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ మొదటి వాలీబాల్ గేమ్ ఆడడం ద్వారా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. పాఠశాల క్యాబినెట్ బృందం ప్రదర్శించిన మార్చ్ పాస్ట్ క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, మరియు జట్టుకృషికి అద్దం పట్టింది.

**ఫిజికల్, మెంటల్ ఫిట్ నెస్ కోసమే క్రీడలు: ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్**

ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థులు పోటీల్లో పాల్గొనడం, ఆరోగ్యకరమైన పోటీతత్వం మరియు క్రీడల ద్వారా వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులలో శారీరక, మానసిక ఫిట్ నెస్ కోసమే క్రీడలను నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో పోటీ తత్వం పెరగడం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ఎత్తులకు పై ఎత్తులు వేయాలన్న ఆలోచనలు రావాలన్నా వచ్చేటువంటి కష్టాలను తట్టుకొని నిలబడాలన్న క్రీడల్లో ఎంతో నేర్చుకోవచ్చని ఆయన సందర్భంగా వివరించారు. నాగరిక ప్రపంచంలో క్రీడలు నిరాదరణకు గురవుతున్నాయని దానికి కారణం పాఠశాలలో సరైన శిక్షణ లేకపోవడమేనని ఆయన చెప్పారు. ఎస్.వీ.ఎన్ లో చదువుకునే ప్రతి ఒక్క విద్యార్థి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్షగా ఆయన వివరించారు.

**క్రమశిక్షణతో విజయవంతం చేయాలి: ప్రిన్సిపాల్ మాధురి**

విద్యార్థుల్లో ఉల్లాసం ఉత్సాహం నింపాలన్న తపనతో నిర్వహిస్తున్న ఎస్.వీ.ఎన్ ఇంట్రా స్కూల్ కాంపిటీషన్ పోటీలలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్.వీ.ఎన్ ప్రిన్సిపల్ గొట్టిపర్తి మాధురి విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో పోటీ తత్వానికి క్రీడలు ఆలంబనగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి విద్యార్థి ఆసక్తిగా ఆటల, పోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**స్టూడెంట్స్ సత్తా నిరూపించుకోవాలి: డైరెక్టర్ వృతిక్**

డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ విద్యార్థులను ప్రతి ఈవెంట్‌లో తమ అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని ప్రోత్సహించారు. అలాగే విద్యార్థులను మండలం మరియు జిల్లా స్థాయి టోర్నమెంట్‌ల కోసం సిద్ధం చేయడానికి పాఠశాల పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. విద్యార్థులు పోటీలన్నిటిలోనూ నిష్పక్షపాతంగా ఆడాలని, జట్టుగా కలిసిమెలిసి ఉండాలని, తోటివారి పట్ల గౌరవాన్ని ప్రదర్శించాలని సూచించారు. ప్రతి స్టూడెంట్ తమ సత్తా చాటి తామేమిటో నిరూపించుకోవాలని ఆయన కోరారు. ఈ రోజు కార్యక్రమాలు విద్యార్థులలో ఆల్‌రౌండ్ అభివృద్ధిని పెంపొందించాలన్న పాఠశాల నిబద్ధతను ప్రతిబింబించాయి.

**ఉల్లాసం...ఉత్సాహంతో స్టూడెంట్స్ కేరింత**

పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కేరింతలు, ఉత్సాహం మరియు కలిసికట్టుగా ఉన్న స్ఫూర్తితో నిండిపోయింది. స్కూల్ హెడ్ బాయ్ చిరంజీవి, హెడ్ గర్ల్ శ్రీవర్షిణి, గర్ల్ స్పోర్ట్స్ కెప్టెన్ కీర్తన, బాయ్స్ స్పోర్ట్స్ కెప్టెన్ రాకేష్, సత్య కెప్టెన్ శ్రీజ, సేవా ఆర్నవి, స్వచ్ఛత జోషిక, శాంతి కెప్టెన్ సనయ గ్రూప్స్ కెప్టెన్లు పాల్గొన్నారు.వీరికి గ్రూప్ కో ఆర్డినేటర్లు సహకరించారు.











## ఎస్.వీ.ఎన్ లో నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

**విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసమే ఆల్బండజోల్ మాత్రలు**

**యాదాద్రి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్**

యాదగిరిగుట్ట,ఆగస్టు 11(రోమింగ్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులందరికీ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ వెల్లడించారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్.వీ.ఎన్ డిజిటల్ హైస్కూల్ లో ఆల్బెండజోల్ మాత్రలను వేసిన తర్వాత ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం టిఫిన్ చేసిన తర్వాతే మాత్రలు వేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ మాత్రల వలన ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.నులిపురుగుల నివారణ వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని సూచించారు. వివిధ కారణాల చేత పొట్టలో పేరుకుపోయిన నులిపురుగులు ఈ మాత్రలను ఉపయోగించడం వలన సంహరించబడతాయని, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ఎస్.వీ.ఎన్ డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా వైద్యశాఖ అధికారి మనోహర్ సహకరించినట్లయితే పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఖచ్చితంగా యాదగిరిగుట్ట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక సంరక్షణ విషయంలో సహకారం అందేల చర్యలు తీసుకోవాలని ఆయన డిఎంహెచ్వోను కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ రేఖ, నర్స్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు. అల్బెండ జోలు మాత్రల పంపిన తర్వాత విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ పై వారు తగిన చర్యలు తీసుకున్నారు.









